బయ్యారంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

పేదింటి ఆడబిడ్డలకు వరం.. కల్యాణలక్ష్మి

ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం/గార్ల, జూన్ 12: పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణలక్ష్మి వరమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారంలో 41 మంది, గార్లలో16 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం అందజేస్తామని అన్నారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం నామాలపాడు బడిబాట కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు సూర్యతండాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, ఎంపీపీలు మౌనిక, బట్టు నాగరాజు, తహసీల్దార్లు సదియా సుల్తానా, రవీందర్, ఎంపీడీవోలు శ్రీనివాసరావు, మంగమ్మ, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ శైలజారెడ్డి, ఆర్ఐ నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, డీటీ జర్పుల సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ధనియాకుల రామారావు, గుండా వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇప్పించాలని ఎమ్మెల్యే కనకయ్యకు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. సీహెచ్‌సీలో వైద్యుల కొరత ఉందని, వెంటనే నియమించాలని కోరారు. ఆయన వెంట సీపీఎం నాయకుడు భాగం లోకేశ్వరావు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనం, గుడుంబాను చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్, జూన్ 12: గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. మండలంలోని గొల్లచర్ల, టేకుల తండాలో సీఐ చిరంజీవి ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. టేకుల తండాకు చెందిన మాలోత్ రవి వద్ద 20 లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు మురళి, రాజ్ కుమార్, మనోహర్, డయానా పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, మద్దివంచ గ్రామ కాపురస్తులగు శ్రీమతి బైరోజు ఉమా, భర్త: మోహనారావు, నివాసం: గ్రామము మద్దివంచ, మండలం గార్ల, జిల్లా మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 5287/2021, తేది: 19-03-2021 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇ.నెం. 1-7-4/11/F/6/1, A.C. Sheets గృహ నిర్మిత విస్తీర్ణం 180.00 చ.గ.లు సమము 150.48 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: కాశబోయిన సదానందం గృహము, దక్షిణం: బెల్లి ఐలయ్య స్థలము.

తేది. 12-06-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

తొర్రూరు : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ గోపమ్మ

డోర్నకల్ : ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయులు

గూడూరు : విద్యార్థులకు పూలతో స్వాగతం పలుకుతూ దుస్తులు అందజేస్తున్న ఉపాధ్యాయుడు, గ్రామస్తులు

పెద్దవంగర : అమ్మ ఆదర్శ పాఠశాలలో పూర్తి చేసిన పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ సబిత

మెరుగైన విద్యనందించాలి

- **ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి**
- **ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు**

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శనిగపురం మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం ప్రభుత్వం అందించిన ఉచిత బుక్స్, యూనిఫామ్‌లను విద్యార్థులకు అందజేశారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన వారిని శాలువాతో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు హరిసింగ్ నాయక్, వేణు, హెచ్ఎంలు శ్రీధర్, మురళీధర స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడీడు పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించాలి

తొర్రూరు: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌తో కలిసి స్కూల్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, హెచ్ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. హరిపిరాల పాఠశాలలో నిర్వహించిన

తొర్రూరు : విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్

కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్: డీఈవో

గార్ల: విద్యార్థులకు విద్యతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని డీఈవో రామారావు అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద కిష్టాపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ మాజీ కో ఆర్డినేటర్ డాక్టర్ విత్తనాల సుధాకర్, సీతంపేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వీరభద్రం రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు అందజేత..

డోర్నకల్: మల్లాయకుంట తండా ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం అంగోత్ రమేశ్ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. డోర్నకల్ ఎంపీపీఎస్ పాఠశాలను సుందరంగా అలంకరించి, విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. హెచ్ఎం వెంకట్రావ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వాగతం

గూడూరు: మండలంలోని పాటిమీదగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపీనాథ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇంటింటికి తిరిగి పూలను అందించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

నెల్లికదురు: మండలంలోని మేచరాజుపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి , హెచ్ఎం మంగతాయి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎం రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం పాఠశాలను అలంకరించి విద్యార్థులను ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులు గ్రామంలో తిరిగి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతూ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ పొన్నం మమత పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్, : విద్యార్థులకు బుక్స్, యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్ రావు

నోట్‌బుక్స్ పంపిణీ

పెద్దవంగర: మండలంలోని కొరిపల్లి, పెద్దవంగర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ ఎర్ర సబిత ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా నిర్మాణం చేపట్టిన పనులను ప్రారంభించారు. ఎంపీడీవో వేణుమాధవ్, నోడల్ హెచ్ఎం కళాధర్ ఉన్నారు.

విద్యార్థులపై పూల వర్షం

కొత్తగూడ: మండలంలోని వేలుబెల్లి తండా పాఠశాల విద్యార్థులపై ఉపాధ్యా యులు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. హెచ్ఎం సారయ్య, టీచర్లు పాల్గొన్నారు.

గార్ల: పెద్ద కిష్టాపురంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రామారావు

నెల్లికదురు : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మాధవి

పాఠశాలలు ఆధునిక దేవాలయాలు : ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దంతాలపల్లి, జూన్ 12: పాఠశాలలు ఆధునిక దేవాలయాలతో సమానమని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కుమ్మరికుంట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏక రూపదుస్తులను అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వివేక్ రాం, ఎంఈవో రాము, ఎంపీవో అఫ్సర్ పాషా, డీపీవో నళిని, హెచ్ఎంలు వేణుమాధవ్‌రెడ్డి, శ్రీదేవి, వెంకటరాజయ్య, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నాణ్యతతో పనులు చేయాలి

మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జూన్ 12: మహబూబాబాద్ మున్సిపాలిటీ భవనాన్ని నాణ్యత, వేగంతో నిర్మించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రం శివారు అనంతారం ఆలయ రోడ్డులోని మున్సిపల్ భవనాన్ని, 30వ వార్డులోని నందినగర్ కాలనీలోని ప్రధాన డ్రైనేజీని, రోడ్డు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అనంతారం రోడ్డులోని మున్సిపల్ భవన నిర్మాణ పనులు ఆలస్యంగా సాగుతున్నాయని, వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంకా ఆలస్యం చేస్తే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ముగ్గురికి గాయాలు

కేసముద్రం,జూన్12: ద్విచక్రవాహనం అదుపు తప్పి ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని బేరువాడ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన అమిత్ కుమార్, బిట్టు కుమార్, సంజయ్‌కుమార్ బైక్‌పై వెళ్తుండగా బేరువాడ సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. వారికి ఇనుప రాడ్లు గుచ్చుకోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

తహసీల్ సిబ్బందేరి?

కార్యాలయం తాళం తీసిన బాలుడు

ఇనుగుర్తి, జూన్12: మండల తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఏమయ్యారు? బుధవారం ఉదయం 10 గంటలు దాటాక ఓ బాలుడు ఆఫీసు తాళం తీయడం చర్చనీయాంశమైంది. పాఠశాలలు పునఃప్రారంభం కాగా, స్కూల్‌కు వెళ్లాల్సిన విద్యార్థి కార్యాలయం తాళం తీస్తుండగా 'నమస్తే'కు చిక్కాడు. విధులపై నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది, బాలుడితో తాళం తీయించిన వారిపై ఉన్నతాధికారులు చర్య లు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయం తాళం తీస్తున్న బాలుడు

సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

చిన్నగూడూరు, జూన్12: ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లి పీహెచ్‌సీ, జయ్యారం సబ్‌సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. మన్నెగూడెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణుల నమోదును 12 వారాల్లో చేపట్టాలని, శిశు జననం నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ విధిగా టీకాలు వేయాలన్నారు. మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా, డెంగీ లాంటి సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావ్, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వైద్యాధికారులు మంగమ్మ, రాధ, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు ఉన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

నెల్లికుదురు, జూన్ 12: విద్యు దాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని మునిగలవీడు శివారు జయరాంతండాలో చోటు చేసుకుంది. తెతన కాడెద్దు బుధవారం మేతకెళ్లి పొలం వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు బాధితుడు గుగులోత్ తేజ్యా తెలిపాడు. దీంతో రూ. 70 వేల నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సరిత

బాల కార్మికుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు, జూన్ 12: బాల కార్మికుల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మట్ట సరిత అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తొర్రూరులోని లయన్స్ భవన్‌లో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు 14ఏళ్ల లోపు పిల్లలను పనికి పంపించవద్దన్నారు. వివిధ షాపుల యజమానులు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఘనపురం రామకృష్ణ, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగమణి, లేబర్ ఆఫీసర్ వినోద్‌కుమార్, ఎస్సై జగదీశ్, సీడీపీవో ఇందిరమ్మ, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, బొర్రా కుమార్, పోలీసు, కోర్టు సిబ్బంది, వ్యాపారులు, చైల్డ్ వెల్ఫేర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

'గొర్రెల పంపిణీకి కట్టిన నగదు ఇవ్వాలి'

గార్ల, జూన్ 12: రెండో విడుత గొర్రెల పంపిణీకి గొల్ల కురుమలు కట్టిన డీడీల నగదు వెంటనే ఇవ్వాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ బుధవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. మహాసభ సభ్యులు బాబురావు, వేణుయాదవ్, రవియాదవ్ పాల్గొన్నారు.

అధికారికి వినతి పత్రం ఇస్తున్న రాజుయాదవ్

పంట రుణాలివ్వాని బ్యాంకుల ఎదుట ధర్నా

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : పాత రుణాలను రద్దు చేసి రైతులకు కొత్తగా పంట రుణాలను అందజేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు పట్టణ కేంద్రంలోని ఇండియన్ బ్యాంకు, ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గునికంటి రాజన్న మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, దానిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాలను మాఫీ చేసి నూతనంగా రుణాలు అందించక పోతే రైతులు పంటల సాగు చేసే స్థితిలో లేరన్నారు. పెట్టుబడికి తగిన ఆదాయం రాక ఎంతో మంది ఇబ్బందులు పడుతూ ఆత్మహత్య చేసుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే బ్యాంకుల ద్వారా రైతులకు నూతన రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, ఇస్లావత్ జోగియా, వెంకన్న, ఎల్లయ్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

రోడ్డుపై మురుగునీరు.. నడిచేదేలా?

పెద్దనాగారం నళ్లా వద్ద మురుగునీరు, చెత్తాచెదారం

నర్సింహులపేట, జూన్ 12: పెద్దనాగారం గ్రామంలోని పాఠశాల వెనుక వీధిలో ఇండ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్డుపై పారుతుండడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. దీంతో దోమలు, ఈగలతో దుర్వాసన వస్తోంది. దీనికి తోడు పాత గ్రామపంచాయతీ రోడ్డుపై అదే పరిస్థితి. పబ్లిక్ నల్లా వద్ద మురుగునీరు, చెత్తాచెదారం నిండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పట్టించుకునే వారే లేరని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెద్దనాగారంలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

మహబూబాబాద్ రూరల్, జూన్ 12 : ఖరీఫ్‌లో రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టగొడుగుల్లా వస్తున్న విత్తన కంపెనీలపై ప్రభుత్వ నియంత్రణ లేదని, విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తూ రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు, సత్యం, భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, పాపారావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

jobs Apply Now!

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

CHANGE OF NAME
I **Smt. J.PAVANI** W/o Ex.No. 14614917W (SEPOY) **JEEGURU KUMAR SWAMY** R/o H.No. 5-11-429/2, Naimnagar, Post: Vill: Hanumakonda Dist. T.S, PIN: 506 009. I have changed my name **J. PAVANI** to **JEEGURU PAVANI** India Solemnly declare.

CHANGE OF NAME
I **JEEGURU KUMAR SWAMY** S/o **KOMARAIAH** Ex.No. 14614917W (SEPOY) R/o 5-11-429/2, Naimnagar, Post Vill: Hanumakonda Dist. T. S, PIN: 506009 my minor Daughter name is changed from **SHIVANI** to **J SHIVANI** India Solemnly declare.

WANTED
★ జనగామ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలలో విద్యార్థులను అడ్మిషన్స్ చేయడానికి PRO's & Lecturers కావలెను @ 9515137392.
NTW-5699

కావలెను
★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-323319

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565